తెలుగువారి నిరంతర సేవలో మాకిది 82వ సంవత్సరం

# ఆంధ్ర సచిత్ర వార పత్రిక

16-3-'90, రు. 4/-

ఉగాది సంచిక ఏడ్

* టానా పోటీ కథలు; కవితలు
* ముద్దు మీద పూజా భట్

P. V. SUBBARAYUDU,
H. NO. 8-78, GAUTHAM NAGAR,
P. O. BOWINPALLY,
SECUNDERABAD-(A.P.)



పై వారమే

# ఆంధ్ర సచిత్ర వార పత్రిక

## ఉగాది సంచిక వెలుగులు కొన్ని

కాలం అలాగే వుంది గడియారాలెన్నో మారేయి!- (బొమ్మల వ్యాసం)

మీ 'ప్రమోద' యోగ బలం! (సంవత్సర ఫలాలు)

డిడీర్ ఉగాది పచ్చడి!

మీ మందు చీటీ మీరే చదవగలరా? (ప్రత్యేక ఫీచర్)

డ్రీమ్ గర్ల్ "డ్రీమ్" నెరవేరిందా? (సచిత్ర వ్యాసం)

మజహర్ ఖాన్ ప్రసవ వేదన!

"మ్యారేజిస్ ఆర్ మేడిన్ మ్యాగజీన్స్"

-రాధ

'టానా' కథల పోటీ ఫలితాలు!

డ్రగ్స్! డ్రగ్స్! డ్రగ్స్!

(క్రీడారంగం : స్వర్ణం చేజారిన కథ)

జెట్ స్పీడ్ సీరియల్

సూపర్ హిట్ "లిస్ట్!" ప్రారంభం!

ఇంకా ఎన్నెన్నో కొత్త విశేషాలు!

# ఆంధ్ర సచిత్ర వార పత్రిక

23-3-'90
రు. 4/-

తెలుగువారి నిరంతర నవల్ మోకటి 82వ సంవత్సరం

హాట్ లిస్ట్ ప్రారంభం!

రాధ ఇంటర్వ్యూ

ఉగాది సంచిక



# ఢిఢీర్ ఉగాది పచ్చడి!

ప్రతాప వెంకట సుబ్బారాయుడు



ఉగాది వస్తోందంటే నాకెంతో భయం నిరుద్యోగిగానే క్రొత్త సంవత్సరంలోకి అడుగుపెట్టబోతున్నానని. ఎన్నో ఆఫీసుల గుమ్మాలు ఆశతో ఎక్కాను. నిరాశతో దిగాను.

పోనీ ఏవన్నా వ్యాపారం చేద్దామంటే అప్లికేషన్‌లకే డబ్బు సర్దుబాటుకాని మధ్య తరగతి కుటుంబం మాది, ఇంక పెట్టుబడి ఎలా పెట్టగలను ? అని ఆలోచిస్తూ నడుస్తున్న నా భుజం మీద చేయివేసి "ఏరా ఇందాకణ్ణుంచి పిలుస్తున్నాను పలకవే !" అంటూ నన్నాపేశాడు చలపతిరావు.

చలపతిరావు నా స్నేహితుడు, నా స్నేహితుడు అనటంకన్నా నా శ్రేయోభిలాషి అంటే బావుంటుంది. వాడి బుర్ర చాలా పెద్దది (ఆకారంలో కాదు, ఆలోచనలో).

'ఆలోచనల్లో వున్నాను, నీ మాట వినబడలేదురా' అన్నాను.

"ఏవన్నా విశేషమా?" అడిగాడు.

"ఆ, నిరుద్యోగిగా క్రొత్త సంవత్సరంలోకి అడుగు పెట్టబోతున్నాను" నా మాటల్లో నిరాశ.

"ఉగాది నాడు నిన్ను వ్యాపారస్థుణ్ని చేయబోతున్నానురా" అన్నాడు.

"సర్లే, పెట్టుబడి పెట్టే సత్తా వుంటే నేనిలా ఎందుకుంటానురా" బాధగా అన్నాను.

"అబ్బే పెద్ద పెట్టుబడి ఏం పెట్టక్కర్లేదురా"

"ఇంతకీ ఏవిట్రా ఆ వ్యాపారం ?" నా ప్రశ్నలో ఆసక్తి.

"ఇన్‌స్టంట్ ఉగాది పచ్చడి"

"ఏరా, జోకా"

"జోక్ కాదురా, మామిడి ఆకులు, వేపపూత కూడా అమ్ముతున్న కరువు కాలంరా ఇది. నువ్వు ఉగాది పచ్చడి అమ్మడం విచిత్రమేం కాదురా! ఇది స్పీడు యుగంరా, సరుకులన్నీ తెచ్చుకుని ఉగాది పచ్చడి చేసుకునే టైము, ఓపికా అందరికీ వుండదురా! అంచేత నువ్వు ఉగాది పచ్చడిని గనక సీసాల్లోపోసి అమ్మితే ఇక నీ దశ తిరిగినట్టే, నా మాట నమ్ము" అన్నాడు.

వాడు చెప్పింది నిజమే ననిపించింది. చక్కటి సలహా నిచ్చినందుకు వాడికి కృతజ్ఞతలు చెప్పి ఆనందంగా ఇంటికి వెళ్లి మా కుటుంబ సభ్యులందరికీ చెప్పాను నా 'ఉగాది పచ్చడి' వ్యాపారం గురించి.

నన్నందరూ అవహేళ్యం చేశారు. తరువాత నా స్నేహితుడి లాగానే విడమర్చి విపులంగా చెప్పాక నన్ను మెచ్చుకున్నారు.

ఉగాది ముందు రాత్రి మా కుటుంబమంతా ఉగాది పచ్చడి తయారుచేయడం, సీసాల్లో నింపడం, లేబుల్ అంటించడం వంటి పనులతో తెగ బిజీ.

ఉగాది రోజు రాత్రి సీసాలన్నీ అమ్ముడుపోగా వచ్చిన లాభం చూసి నా తల తిరిగిపోయింది.

నేను నిరుద్యోగినని బాధపడుతూ కాలం గడపడం కన్నా, నాకు చేతనైన ఏ పనైనా చేసి తీరాలన్న పట్టుదల పెరిగింది నాలో. ఈ ఉగాది నన్ను నా కాళ్లమీద నిలబెట్టింది. నాలోని మార్పుకి కారణమైన నా స్నేహితుడు చలపతిరావు శ్రీకృష్ణపరమాత్ముడి ఫోజులో 'కాదేది వ్యాపారానికనర్హం' అంటున్నట్లుగా నా మనోఫలకంపై మెదిలాడు.

నేను మోకాళ్ల మీద కూర్చుని అర్జునుడిలా మనస్ఫూర్తిగా నమస్కరించాను నా స్నేహితుడికి. ●